Regd. No., H 92

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Estd 1926

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిగా పి	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 18 సంచిక 33 | హైదరాబాదు | 4 ఫిబ్రవరి, 1965 | గురువారం | 4 పేజీలు 7 పైసలు

అవినీతి నిర్మూలనకు అంతా నడుంకట్టాలి

కేంద్ర హోంమంత్రి శ్రీ నందా ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 3:- దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని ఎట్టి పట్టుదల ఉత్సాహంతో నిర్వహించామో అదేవిధంగా నేడు దేశాన్ని ఎదుర్కొనే అవినీతి ఇతర సమస్యలను పరిష్కరించే సమర్థవంతమైన కేంద్ర హోంమంత్రి శ్రీ జి.ఎల్. నందా ఇక్కడ వివరించారు. అవడ్రర్ సమితి ఏర్పాటు చేసిన వ్యాపారస్థుల సమావేశంలో శ్రీ నందా ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రారంభించిన అవినీతి నిర్మూలన ఉద్యమంపట్ల ప్రజలలో జాగృతి పెంచటం కోసం తాము చాలా సంతోషిస్తున్నామన్నారు. ఇప్పటివరకు చేసినదానికన్నా అవినీతినిర్మూలనకు చేయవలసింది చాలా ఉన్నదని చెప్పారు.

మాతాశిశు సంక్షేమ కేంద్రాల సమర్థవంత నిర్వహణ

వైద్యాధికారుల సిఫార్సులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

స్త్రీలకు పురిటి కాలములో వచ్చే ధనుర్వాత వ్యాధిని అరికట్టడానికి గ్రామ ప్రాంతాలలో సమూనా ప్రాజెక్టులను నిర్వహించాలనీ, ఈ వ్యాధి ప్రబలముగా వుండే ప్రాంతాలలో రాష్ట్రానికి కనీసం కపాస్రాజెక్టు అయినా వుండాలనీ, గర్భిణీ స్త్రీల వద్దకు వెళ్ళి తరుచుగా వారి ఆరోగ్యాన్ని పరీక్షించాలనీ, మాతా శిశుసంరక్షణశాఖ వారు ఆస్పత్రులలో, లేక ఇళ్లకు శిక్షణపొందినవారిని పంపి సుఖప్రసవాలు కలిగేటట్లు చూడాలనీ రాష్ట్రాలలోని మాతాశిశుసంరక్షణ కేంద్రాల వైద్యాధికారుల సమావేశం సిఫార్సుచేసింది. ఈ సమావేశం యిటీవల న్యూఢిల్లీలో జరిగింది. ఆ శాఖ వారు ఏడాదిలోపు బాలల ఆరోగ్య సంరక్షణేగాక, పాఠశాలలో చేరే వయస్సు వచ్చేవరకూ బాలల ఆరోగ్య రక్షణ పట్ల శ్రద్ధవహించాలనీ, వారికి అంటువ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూడా ఈ సమావేశం సిఫార్సుచేసింది.

ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పోషకాహారం, కుటుంబనియంత్రణలకు సంబంధించిన అన్ని విషయాలలో తల్లులకు ఆ శాఖ కార్యకర్తలు సలహాలివ్వాలనీ, ఒక సంవత్సరంముందు అరుసంవత్సరాలలోపు బాలల ఆరోగ్యాన్ని [illegible] యిప్పుడు దానిని సవరించిన సక్రమమైన కార్యక్రమాలను రూపొందించాలని కూడా సిఫార్సుచేశారు. వైద్యపట్టభద్రులు, నూటికి 50 కేసుల విషయంలోనయినా ప్రసూతి శాస్త్రం తెలిసివుండాలనీ అండర్ గ్రాడ్యుయేట్లకు తీవ్రతర శిక్షణయివ్వాలనీ కూడా ఈసమావేశం సిఫార్సుచేసింది.

సహాయక నర్సు మంత్రసానులు

సహాయకనర్సు-మంత్రసాని ప్రస్తుతము 10,000మంది ఆరోగ్యంగురించి చూడడం కష్టమనీ ఆసంఖ్యను 2,500కు తగ్గించాలనీ, అయితే నర్సుల కొరత మూలముగా శాశ్వతిక చర్యగా 5,000మందిని చూచే బాధ్యత అప్పగించాలనీ సిఫార్సుచేశారు. దేశ అవసరాలకు తగినంతమంది నర్సులు, మంత్రసానులు [illegible] పనిచేయడానికి చాలా గడువు పట్టేట్లుగా వున్నందున దాయాకు తీవ్రతర శిక్షణయివ్వాలనీ, నిబ్బందికి, శిక్షణార్థులకూ వసతి సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని కూడా సిఫార్సుచేశారు.

"హిందీయేతరులు హిందీ నభ్యసించాలి"

—శ్రీ పుల్లారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 3

భాషప్రమాణంగా అభివృద్ధి చెందవలసంటే హిందీయేతర రాష్ట్రాలవారు హిందీని అభ్యసించాలని, ఈ భావము ఎవరిపైన బలవంతముగా రుద్దేప్రసక్తి లేదని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ పుల్లారెడ్డి వక్కాణించారు.

రోటరీక్లబ్ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ భాషాసమస్య విషయంలో హిందీ ఇంగ్లీషు ప్రాంతీయ భాషా-ప్రతిభాషసూత్రం చక్కటి, పరిష్కారమని శ్రీ పుల్లారెడ్డి అన్నారు.

వనపర్తిలో సాహిత్య-సాంస్కృతిక సమితి

వనపర్తి, ఫిబ్రవరి 8

మహబూబ్‌నగర్ జిల్లాలో నూతనముగా ఏర్పాటుచేయబడిన "జ్యోతి [illegible]యి" సాహిత్య-సాంస్కృతిక సంస్థ ప్రారంభోత్సవము 7 ఫిబ్రవరి 1965 ఆదివారం సాయంత్రం 4-30 గంటలకు వనపర్తి (ఉన్నత పాఠశాలా భవనం) వేటూరి ఆనందమూర్తి చేతుల మీదుగా ఈ సభ దర్శనములో జరిగే [illegible] గంతుల లక్ష్మణశాస్త్రి [illegible]

ప్రధానితో షేకబ్దుల్లా భేటీ

ఆతర్వాతనే హజ్ యాత్ర

శ్రీనగర్, ఫిబ్రవరి 8

ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రిని ఢిల్లీలో షేకబ్దుల్లా కలిసి మాట్లాడిన తర్వాతనే హజ్ యాత్రకు వెళ్లాడట.

షేకబ్దుల్లా ఫిబ్రవరి 2వ వారంలో మక్కా యాత్రకు వెళ్ళనున్నాడు. ఆయన వెంట బేగం అబ్దుల్లా, ప్లెయిటైట్ ఫంట్ అధ్యక్షుడు మీర్జా అఫజల్ బేగ్ కూడా ఉంటారు.

రోడ్డురవాణా సంస్థల ప్రతినిధులకు "శక్తి" యింధనంపై వివరణ

శ్రీ కొండా లక్ష్మణ్ చే

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 8

వివిధ వాహనాలకు ఉపయోగించే పెట్రోల్ కలిపి అదనపు ప్రయోజనాన్ని పొందడానికి వీలుగా తమ సంస్థ పరిశోధనల ఫలితంగా ఉత్పత్తి చేయబడుతున్న ప్రత్యేక ఇంధనం "శక్తి" మహామంత్రి భారతీయ ఆదర్శన సంస్థ" అధ్యక్షుడు, శ్రీ కొండా లక్ష్మణ్ అఖిలభారత స్టేట్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ సమావేశాలకు వచ్చిన ప్రతినిధులకు నేటి ఉదయము చూపించారు.

ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ వి. బి. రా, స్థానిక శాసన సభ్యులు ఐ.ఎన్.టియు. సి. నాయకులు శ్రీ జి. వెంకటస్వామి, యమ్. యమ్. హాషిం, టి. అయ్యన్న, జరిగిన సమావేశాలలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన విభిన్న రాష్ట్రాల ప్రతినిధులు ఈ ఇంధనాన్ని తిలకించారు.

ఇంతకుముందు శ్రీ కొండా లక్ష్మణ్ ఈ యింధనాన్ని గురించి వివరిస్తూ [illegible]లో కాలం దేశములో ఎన్నో ప్రయోగాలు విఫలమయిన అనంతరం నేటికి తమ సంస్థ ఈ యింధనాన్ని రూపొందించగలిగిందనీ యిది యెంతో ప్రయోజనకారియని ఋజువయినదని వివరించారు.

ఫిబ్రవరి 9 నుండి కార్పొరేషన్ బడ్జెటు సమావేశాలు

హైదరాబాదు, ఫిబ్ర 8

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెటు పరిశీలనా సమావేశాలు ఫిబ్రవరి 9 నుండి తిరిగి ప్రారంభమవుతాయి. ఈ సమావేశాలు 20 వరకు కొనసాగుతాయి.

కార్పొరేషన్ చట్టం ప్రకారం బడ్జెటు చర్చలకు స్థాయీ సంఘ్యతుడు సమాధానమివ్వాలన్న నిబంధన లేదు కాబట్టి స్థాయీ సంఘ్యతుడు అవాబు ప్రసంగం చేయ చ్చునా లేక కమిషనరే ప్రసంగించాలా అన్న సమస్య సభ్యులనాకర్షించగలదు.

సెలవుపై వెళ్ళిన కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ 9 వ తేదీకి వస్తారు. అఖిల భారత మేయర్ల మహాసభ నిమిత్తం కలకత్తా వెళ్ళిన మేయర్ శ్రీ శ్యామలరావు ఉదయమే నగరానికి వచ్చారు.

శ్రీమతి కున్వర్ రాణికి భర్తృవియోగం

సోమాజీగూడా నియోజకవర్గం నుండి కార్పొరేషన్‌కు ఎన్నికైన శ్రీమతి కున్వర్ రాణి భర్త రాజాజితేందర్ ప్రసాద్ నిన్న మృతిచెందారు. నేడు జరిగిన అంత్యక్రియల్లో కార్పొరేషన్ సభ్యులెల్లరూ పాల్గొన్నారు. వాళ్లుదినాల క్రితం ఒక ప్రమాదంలో గాయపడి రాజాజితేందర్ ప్రసాద్ ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చబడ్డారు. కోలుకుంటుండగానే గుండెపోటువచ్చి అకస్మాత్తుగా మరణించారు. ఆయన రాజాసర్ ప్రసాద్ వంశంలోనివారు.

ముస్లిం వాక్ఫ్‌బోర్డు

హైదరాబాదు, ఫిబ్ర 8

'ముస్లిం వాక్ఫ్‌బోర్డు' మతవిభాగానికి నిన్న ఇక్కడ సమావేశమై రేపు తమ పండుగ సందర్భాన మక్కా మసీదులో జరిగే ప్రార్థనలకు ఉపన్యాసాలకు దూరదర్శన యంత్రాలను ఉపయోగించవలయునని నిర్ణయించినది.

ఇంతకుముందు ఈ సంస్థవారు మసీదులలో దూరదర్శన యంత్రాల ఉపయోగాన్ని వ్యతిరేకించారు.

కేరళ అవసరాలకు ప్రాధాన్యం

నాల్గో ప్రణాళికలో ప్లానింగు కమిషన్ కల్పించాలని శ్రీ శాస్త్రి: మూడుదినాల పర్యటన పూర్తి

ఎర్నాకులం ఫిబ్ర 8 8

నాల్గో పంచవర్ష ప్రణాళిక తయారుచేయడంలో కేరళకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడాని ప్లానింగ్ కమిషన్ పూనుకోవాలని తాను భావిస్తున్నట్లు ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నిన్న ఇక్కడ అన్నారు. కేరళలో జనాభా పెరుగుతున్నది. ఆహారధాన్యాల సంఖ్య కూడా హెచ్చు అయినందువల్ల ఉద్యోగ కల్పనావకాశాలు కేరళకు హెచ్చుగా లభించాలని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి పేర్కొన్నారు.

మూడుదినాల పర్యటన ముగిసి చుకొని గత రాత్రి కోయంబత్తూరుమీదుగా శ్రీ శాస్త్రి ఢిల్లీకి వెళ్ళిపోయారు.

ఈ ప్రయాణానికి ముందు శ్రీ శాస్త్రి విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ కేరళలో ఏర్పాటయ్యే నూనె శుద్ధి కర్మాగారం, పౌరనిర్మాణ కేంద్రాల ద్వారా అనేక అనుబంధ పరిశ్రమలు పెరుగుతాయనీ ఫెర్టిలైజర్లు, పెట్రో కెమికల్స్ వంటి సహాయ పరిశ్రమలు పెంపొందుతాయనీ అన్నారు.

మాటి మాటికీ ప్రభుత్వంలో మార్పులు సంభవిస్తుంటే రాష్ట్ర ప్రగతి కూడా స్థిరంగా ఉండబోదు కాబట్టి తమపార్టీ ఎన్నికల్లో నైతిక ప్రభుత్వానికి గట్టి పునాదులు వేసుకోవలసిందిగా ప్రధాని శ్రీ శాస్త్రి కేరళ ప్రజలకు హితవు గరిపారు. ముస్లిం లీగ్ మాన్యేంద్రా అనే ఒకరు ప్రశ్నించగా ఇంకా తాము విషయం పరిశీలించనేలేదనీ రాజకీయస్థాయిలో అటువంటి సంస్థలను ఎదిరించి నిలుచుతాయి రాగలదనీ శ్రీ శాస్త్రి అన్నారు. ఎన్నికలకై కమ్యూనిస్టు అభ్యర్థుల్ని పెరోర్‌పై విడుదలచేయడం కూడా సంభవించిందని హోంమంత్రి శ్రీ నందా తెలిపిన ప్రకటనపై శ్రీ శాస్త్రిని వ్యాఖ్యానించాల్సి దరిలేరగా అటువంటి విధంగా వారిని నిర్బంధించాల్సిన అవసరమే ఉంటే ఎన్నికలకోసమని మరో పనికి అని వారిని విడుదలచేయడం మంచిపని కాదనీ పేర్కొన్నారు;

హిందీ సమస్యను ప్రస్తావించి శ్రీ శాస్త్రి నిమ్మదిగా ప్రవర్తించాలనీ హిందీయేతర రాష్ట్రాల్లో పరిస్థితుల్ని క్లిష్టం చేయరాదనీ అన్నారు రాజ్యాంగాన్ని సవరించాలనే అభిప్రాయాలకు బదులు హిందీని గురించి ప్రభుత్వ పట్ల గల దురభిప్రాయాలు అకారణ భయాలూ దూరంచేసుకోవడం ముఖ్యమని శ్రీ శాస్త్రి వివరించారు.

నాంపల్లి ఉపఎన్నికకు ముక్కోణపు పోటీ

హైదరాబాద్, ఫిబ్ర 8

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు నాంపల్లి నియోజకవర్గం నుండి జరుగవలసివున్న ఉపఎన్నికకు అభ్యర్థి వర్గాలు బాలురేవ మిర్జా జమీలిఅహ్మద్ బేగ్ వర్గాలు సరిగా లేని తోసివేసిన రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయాన్ని సిటీసివిల్ కోర్టు చీఫ్ జడ్జి నిన్న త్రోసిపుచ్చారు. కాగా ఇప్పుడు అతని నామినేషన్ అంగీకారమై ఉపఎన్నికలో ముక్కోణపు పోటీ జరుగుతుంది. ఫిబ్రవరి 21వ పోలింగ్ జరిగే ఈ ఉపఎన్నికలో అభ్యర్థులు శ్రీ రామానంద్‌గుప్త (కాం), జగదీశ్‌ప్రసాద్ వైశ్యాల్ (స్వ), మీర్జా జమీల్ అహ్మద్ బేగ్ (స్వ).

హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టగలమని హోంమంత్రి శ్రీ నందా చేసిన పాలసీ ప్రకటనపట్ల ఇక్కడ వున్న పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు నేడు సంతృప్తి ప్రకటించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి చెందిన 95 మంది సభ్యులు ఒకటిన్నర గంటలు చర్చలు జరిపి, మద్రాసులో భాషా సమస్యపై ఇటీవలి సంఘటనలను గురించి అతివాద కమ్యూనిస్టుల అరెస్టులను గురించి చర్చించారు.

శ్రీ నందా యీ సమస్యలపై ప్రభుత్వ విధానాలను వివరించగా, సభ్యులు సంతృప్తి చెందారు.

జాతీయ లఘు పరిశ్రమల కార్పొరేషన్ దశాబ్ది కృషి

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

దేశంలోని చిన్నతరహా పరిశ్రమలకు సహాయపడటానికై ప్రభుత్వ విభాగంలో ఏర్పరచబడిన జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషన్ గత పది సంవత్సరాలలో రు. 20.30 కోట్ల విలువచేసే 13408 మెషీన్లను అద్దెకొనుగోలు పద్ధతిపై సరఫరా చేసింది.

డైరెక్టర్ జనరల్ సప్లయిస్ అండ్ డిస్పోజల్స్ మరియు రైల్వేల నుండి ఈ పది సంవత్సరాల కాలంలో రు. 79 కోట్ల మేరకు 18 వందల కంట్రాక్టులు లభించినవి. కార్పొరేషన్ ఛైర్‌మెన్ వి. ఆర్. సుందరం నేడు ఈ సమాచారాన్ని పత్రికా ప్రతినిధులకు తెలిపారు. రక్షణ సామగ్రి ఉత్పత్తిలో లఘుపరిశ్రమ యూనిట్లు ప్రముఖపాత్రను వహిస్తున్నాయని తెలిపారు. 1961-62లో ఈ యూనిట్లు రు. 7.98 కోట్లమేరకు ప్రభుత్వ కంట్రాక్టుల పూర్తిచేశాయి. 1962-63లో ఈ సంఖ్య రు. 14.61 కోట్లకు అందుకున్నది. 1963-64లో ఈ యూనిట్లు రక్షణ సామగ్రిని రు. 34.18 కోట్ల విలువ మేరకు అందిచ్చాయి. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో డిసెంబరువరకు లఘు పరిశ్రమలు రు. 12.77 కోట్ల విలువగల సామగ్రిని అందిచ్చినవి రక్షణశాఖకు.

పెకింగుభక్తుల అరెస్టు

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో సమర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

నిన్న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రభుత్వం దేశవ్యాప్తంగా వామపక్ష కమ్యూనిస్టుల అరెస్టు చేయడాన్ని సభ్యులు బలపరచారు.

కొందరు సభ్యులు ప్రభుత్వం ఈ చర్యను ఇతకముందే తీసుకొనాలి ఉండేదనీ, పెకింగ్ భక్తులను వామపక్ష కమ్యూనిస్టుల చర్యలు దేశభద్రతకు భంగకరంగా మారే పరిస్థితి ఏర్పడినందున వారిపై చర్యతీసుకొనవలసివచ్చినదని హోంమంత్రి వివరించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టి సమావేశంలో ఈ అంశంపై జరిగిన చర్చలో శ్రీయుతులు తిరుమలరావు, డి. పి. కర్మార్కర్, శ్యామ్‌లాల్ సరాఫ్, శ్రీమతి సావిత్రి నిగమ్, సి.డి. పాండే, ఎస్. ఎన్. మిశ్రా పాల్గొన్నారు.

ప్రభుత్వ హిందీ విధానంపట్ల ఎం.పి.ల హర్షం

హిందీయేతర ప్రాంతాల వారికి ఎలాంటి ఇబ్బంది కలుగని విధంగా హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టగలమని హోంమంత్రి శ్రీ నందా చేసిన పాలసీ ప్రకటనపట్ల ఇక్కడ వున్న పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు నేడు సంతృప్తి ప్రకటించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి చెందిన 95 మంది సభ్యులు ఒకటిన్నర గంటలు చర్చలు జరిపి, మద్రాసులో భాషా సమస్యపై ఇటీవలి సంఘటనలను గురించి అతివాద కమ్యూనిస్టుల అరెస్టులను గురించి చర్చించారు.

శ్రీ నందా యీ సమస్యలపై ప్రభుత్వ విధానాలను వివరించగా, సభ్యులు సంతృప్తి చెందారు.

ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం ఉత్పత్తి పెరిగే అవకాశాలు

ముమ్ముందు హెచ్చుగలవని రాష్ట్ర వ్యవసాయ మంత్రి వివరణ

హైదరాబాదు ఫిబ్ర 8

ఆంధ్రప్రదేశ్ కొరతరాష్ట్రాలకు 7.05 లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరాచేయనందుకు గర్విస్తున్నదని ఈ మొత్తము మనము విదేశాలను డిగుమతి చేసుకున్నదానికన్నా అధికమని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి ప్రకటించారు.

ప్రపంచంలో ఎక్కువదేశాలు బియ్యాన్ని వండించవు. అందువల్ల మనం కష్టమీద అయిదారు లక్షల టన్నుల బియ్యాన్ని ఇతరదేశాలనుండి సంపాదించగలిగాము. ఆంధ్రప్రదేశ్‌లోని నదీప్రాజెక్టులన్నీ పూర్తిఅయితే మనరాష్ట్రం మరో 8 లక్షల ఎకరాలలో ఆహారధాన్యాల పండి పగలదుఅని శ్రీ బలరామిరెడ్డి వివరించారు.

వ్యవసాయమంత్రి ఈరోజు అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములో కూరగాయల పోటీల బహుమతుల పంచారు.

ఇటీవలకాలంలో కూరగాయల కొరత అధికంగా ఉండటానికిగల కారణము పెరటితోటల పెంపకమునట్ల ఎక్కువప్రాధ్యాన్యతపోవడం. తగినంతగా స్థలాలు ఉండకపోవడమని రాష్ట్ర వ్యవసాయశాఖ పెరటితోటల [illegible] వారికి [illegible] సిద్ధముచేసినదని వీరు తెలిపారు.

"దేశ స్వాతంత్ర్యంపొందిన నాటి నుండి మనరాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగింది. మూడవ ప్రణాళికాకాలంవరకు ఆహారధాన్యాల ఉత్పత్తి 9) లక్షలటన్నులకు అందుకో గలదు మన రాష్ట్రంలో బియ్యంకొరత ఉన్నదంటే దానికి కారణం జనాభా పెరుగుదల కొరత రాష్ట్రాలకు బియ్యం సరఫరా చేయడమే" అని శ్రీ బలరామిరెడ్డి తెలిపారు. ప్రభుత్వము దారిన ఇతర ఫలవృక్షాల పెంపకానికి తగు ప్రోత్సాహమిస్తున్నది. హైదరాబాదు నగరంచుట్టు పట్టు వెయ్యి ఎకరాలలో ద్రాక్షతోటలు పెంచబడుచున్నాయి.

తొలుత వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ విశ్వనాథరెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు. రైతులు ఎక్కువగా పండించడానికి ప్రభుత్వం ఏయే విధంగా ప్రోత్సాహమిస్తున్నదో తెలిపారు.—

రిపబ్లికన్ పార్టి సత్యాగ్రహ ఉద్యమ విరమణ

అమరావతి, ఫిబ్రవరి 8

ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నుండి కొన్ని హామీల పొందినందువల్ల గత అరువదిరోజులుగా సాగిస్తున్న సత్యాగ్రహ ఉద్యమాన్ని నేటినుండి తాము విరమిస్తున్నటుల రిపబ్లికన్ పార్టీ అధ్యక్షులు శ్రీ బి. కె. గాయకవాడ్ ప్రకటించారు.

"చైనా దురాక్రమణ" నృత్య నాటకం

హైదరాబాదు, ఫిబ్రవరి 8

ప్రముఖ కళాకారుడు శ్రీ తోరాడ నారాయణరావు, ఏలూరుకు సంబంధించినవారి బృందం "నృత్య భారతి" సభ్యులు 20 మందితో కలిసి రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పర్యటించి "చైనా దురాక్రమణ" ప్రదర్శనలు ఇస్తున్నారు.

వెనుకపోటు పొడిచిన చైనా మిత్రద్రోహాన్ని ఆ దేశం ఇండియా సరిహద్దులపై చేసిన దురాక్రమణను వివరించే ఈ ప్రదర్శనలు, కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక క్షేత్ర ప్రచారశాఖ ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్నది.

ప్రస్తుతం 7 జిల్లాలో ప్రదర్శనలు ఇవ్వనున్న ఈ బృందం నగరంలో ఈ నెల 11 న ప్రదర్శన ఇవ్వగలదు.

దర్శించండి:

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

నేడే

రజతోత్సవ వేడుకలు

ప్రత్యేక ఆకర్షణలు

మిలిటరీ బ్యాండ్స్, ఓపెన్‌ఎయిర్ రంగస్థల కార్యక్రమములు

శ్రీమతి సురభి కళాకారుల నృత్య ప్రదర్శన

ఎగ్జిబిషన్ థియేటర్, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టంతాణుపిళ్ళ [illegible]

([illegible] దినం)

ఈ 5 ముబారక్

నేడే దఉయం 11-45 గం. గొప్ప విడుదల

లైట్ అండ్ షేడ్ సమర్పించుచున్న:

జహాఁ ఆరా

(ఈస్టుమన్ కలర్)

తా: పృథ్వీరాజ్, మాలాసిన్హా, భారతభూషణ్, శశికళ, సుందర్, ఓంప్రకాష్, మినూముంతాజ్.

రచన, దర్శకత్వం: వినోద్‌కుమార్. సంగీతం: మదన్ మోహన్. సంభాషణలు: రాజేంద్రకృష్ణన్.

రాయల్-హైదరాబాద్ మినర్వా-సంగారెడ్డి

నేటినుండి ఆదివారం వరకు 4 ఆటలు: ఉ. 11-45, 3-15, 6-15, 9-30

రాయల్ టాకీసులో మాత్రమే ఉ. 11-00 నుండి 1-00 గం. మధ్యన అడ్వాన్స్ బుకింగ్.

మరియు గుల్జార్ హైదరాబాద్ తీరందాజ్ గుల్బర్గా చిత్రలేఖ లీడర్

—శ్రీ సినీ కార్పొరేషన్ సమర్పణ

వరంగల్ యింజనీరింగ్ కళాశాలలో అధ్యాపక శిక్షణ కేంద్రం ఏర్పాటు

17,72,300డాలర్లు ఐక్యరాజ్యసమితి సహాయం: భారత ప్రభుత్వంతో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

"యునైటెడ్ నేషన్స్ స్పెషల్ ఫండ్" భారత ప్రభుత్వ ప్రతినిధులు నేడు సంతకాలు చేసిన ఒప్పందం ప్రకారము వరంగల్‌లోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులశిక్షణ కేంద్రం ప్రారంభించబడనున్నది.

మెంగుబూన్, దుర్గాపూర్, నాగ్‌పూర్, భోపాల్, అల్లాహాదు మొదలగు ప్రాంతాలలోఉన్న యితర ప్రాంతీయ యింజనీరింగ్ కళాశాలల వారికి కూడా ఈ కేంద్రంలో శిక్షణ లభించగలదు.

యునైటెడ్ నేషన్స్ స్పెషల్ ఫండ్ నుండి 17,72,800 డాలర్లు ఈ కేంద్రానికి సహాయంగాలభించనున్నది. భారత ప్రభుత్వం 8,580,727 డాలర్లకు సమానమైన ధనాన్ని సమకూర్చుచున్నది.

తిరుపతిలో విద్యార్థుల సమ్మె

తిరుపతి, ఫిబ్రవరి 8

హిందీ అధికారభాషగా ప్రవేశపెట్టరాదుకు నిరసనగా ప్రారంభమైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ అవరణలోని కళాశాల విద్యార్థులసమ్మె తిరుపతిలోని ఇతర కళాశాలలకుగూడా వ్యాపించింది. ఇంజనీరింగ్ కళాశాల ఆంధ్ర వెటరినరీ కళాశాల వేంకటేశ్వర వ్యవసాయకళాశాల, శ్రీ వేంకటేశ్వర హాయ్యర్ సెకండరీస్కూలు విద్యార్థులు నేడు తరగతులకు హాజరు కాలేదు విద్యార్థులు ఊరేగి పుతీసి హిందీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

శ్రీ ఖోస్లా-నందా చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బీజూ పట్నాయక్ మిత్ర రాజీనామాపత్రం ఒరిస్సా గవర్నరు శ్రీ ఎ.ఎన్. ఖోస్లాకు అందజేయబడింది. నిన్న ఆయన ఢిల్లీలో ఉన్న సందర్భంగా హోంమంత్రి శ్రీ నందాను కూడా కలిసి మాట్లాడారు నిన్ననే శ్రీ ఖోస్లాను రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ కలిసి అరగంటసేపు ముచ్చటించారు.

సరిహద్దు పోరాటంలో 4 గురు పాకిస్తానీల మృతి

జమ్మూ, ఫిబ్రవరి 2

చాంబ్ రంగంలో నిన్న భారత సరిహద్దు గస్తీదళాలతో జరిగిన పోరాటంలో నలుగురు పాకిస్తాన్ సైనికులు మరణించినట్లు యిక్కడికి నేడు అధికారవార్త చేరింది.

ANDHRA MATRIC

Sept. 65

Candidates who have studied upto 8th Class or so and intend to take the Matriculation Examination of the Andhra University in Sept. 65 are advised to join us atonce. Classes in English and Telugu Media have just commenced and are running in full swing.

District Candidates may join us in the Postal or Affiliated Category.

PEOPLE'S TUTORIAL COLLEGE

Gunfoundry Road, Hyderabad.

చాంద్రమానము సంవత్సర మాఘ శుద్ధ తదియ రా 2-45 తరువాత 10-26 సా 5-14 మొ; 6-56 వరకు

రంజాన్

శాలివాహన శకము: 15-11-1886

4-2-1965 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం 35280

4-2 1965

గురువారము

ప్రకటన

ఇందుకు సంబంధించిన వారందరికీ తెలియజేయునదేమనగా నాక్లయిట్ గుంటూరు జిల్లా తెనాలి నివాసి శ్రీరాములుగారి కుమారుడు శ్రీజాస్తి రామస్వామిగారు, హైదరాబాద్ జిల్లా ఇబ్రాహింపటం తాలూకా ఇమామ్ గూడా గ్రామంలో కంచ పూర్తి సర్వే నెం. 55 గలది 60 ఎకరములు [అరవై ఎకరములు] కొనుటకు హైదరాబాద్ జిల్లా ఇబ్రాహింపటం తాలూకా ఇమామ్ గూడ గ్రామం పట్టేదార్ శ్రీ మహమ్మద్ కరీముల్లా కుమారుడు హైదరాబాదు గాజీపురాలో నివసించుచున్న శ్రీ సయ్యద్ మహమ్మద్ రహమతుల్లా నుండి కొనుటకు నిశ్చయించుకొని 12-1-1965 తేదీన అగ్రిమెంటు వ్రాయించుకొనియున్నది.

హద్దులు: తూర్పు: మోజంగూడ, దక్షిణం: రిజర్వ్ ఫారెస్టు పడమర: అలీగూడ, ఉత్తరం: ఇబ్రాహిమ్ కుంట.

నాక్లయిట్‌కు పైన పేర్కొనబడిన ఆస్తి అమ్మకము గురించి ఎవరికైనా ఏవిధమైన ఆక్షేపణ, హక్కు, అభ్యంతరము వుంటేయెడల అట్టి వారు ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు దిగువ అడ్రసుకు వ్రాత పూర్వకంగా తెలియజేయవలెను. గడువు లోపు ఎలాంటి అక్షేపణలు రానియెడల అమ్మకమునకు ఎట్టి అభ్యంతరం లేదని గ్రహించబడును.

అవుల సాంబశివరావు, B.Sc.,

8-6-628 హిమాయత్‌నగర్,

హైదరాబాదు-29.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

దిగువ నుదహరించిన పనిని అంగీకరించినప్పటి నుండి 6 నెలలలోపుపూర్తి చేయుటకుగాను 30-2-1965 మధ్యాహ్నము 18-0 గం॥ వరకు అందునట్లు నిర్ణీత ఫారములలో టెండర్లు కోరబడుచున్నవి.

సికింద్రాబాద్: టైప్ 1. మల్టీ-స్టోరేడ్ క్వార్టర్స్, 10 యూనిట్లు. టైప్ 8. క్వార్టర్స్ 2 యూనిట్లు నిర్మాణం గూడ్స్ షెడ్. అప్‌పిట్‌కు విస్తరణ మరియు "బాడ్ గేజ్ గుడ్స్ యార్డు పునర్నిర్మాణం"కు సంబంధించిన వాటర్ కాలంజేస్. ఇతర వివరములు, టెండర్ ఫారములు ఖరీదు రు. 2/- చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ (బాంచి) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

సెంట్రల్ రైల్వే, వైద్యశాఖ

సికింద్రాబాదు డివిజన్

టెండర్ నోటీసు

దిగువ నుదహరించిన రైల్వే కాలనీలకు 1-4-65 నుండి 31-3-66 ఒక సంవత్సరం 1-4-66 నుండి 31-3-68 మూడు సంవత్సరములకు, సెంట్రల్ రైల్వే, లాలాగూడా డివిజనల్ మెడికల్ ఆఫీసర్ (1) చే 5-3-1965 శుక్రవారం మధ్యాహ్నం 1 గం. వరకు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

కాజీపేట, పూర్ణా

పని స్టేషన్‌కు విడి టెండర్లువ వుచు సీల్డు కవరుపైన "కాజీపేట టెండర్" లేక పూర్ణా "టెండర్" అని వ్రాసి పంపవలెను.

సెక్యూరిటీ డిపాజిట్, విరియోగించుటకు కార్మికుల సంఖ్య మొదలగు వాటి వివరములు డివిజనల్ మెడికల్ ఆఫీసర్, సెంట్రల్ రైల్వే లాలాగూడా నుండి పొందవచ్చును.

టెండర్ ఫారములు డివిజనల్ మెడికల్ ఆఫీసర్ కార్యాలయము నుండి ప్రతి స్టేషన్‌కు రు. 2/- ఖరీదు చెల్లించి (వాపసు చేయబడవు) దరఖాస్తుపై పొందవచ్చును.

ఐదో ఉక్కు కర్మాగారానికి సంబంధించిన ఒప్పందం

ప్రభుత్వ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

పబ్లిక్ రంగంలో ఐదో ఉక్కు కర్మాగార స్థాపనకు సంబంధించిన విషయాలను పరిశీలించటానికిగాను ఆంగ్లో, అమెరికన్ సహాయ సంస్థలతో భారత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని గురించి కొన్ని పత్రికలలో ప్రచురించబడిన వ్యాఖ్యానాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. ఐదో ఉక్కు కర్మాగారం కోసం స్థలాన్ని నిర్ణయించటములో నలహా యివ్వటానికి, ఈ కర్మాగారాన్ని రూపొందించటంలోనూ దీని నిర్మించటం మొదలయిన విషయాలలోనూ ఈ దేశం యొక్క తరపున పాల్గొనటానికి విలయ్యేది నలహా యివ్వటానికి, ప్రభుత్వం ఈ సహాయ సంస్థలకు రూ॥ 46 లక్షలు యిస్తున్నదని యీ వ్యాఖ్యానాలలో వుంది. ఈ సందర్భములో 1965 జనవరి 27 న జారీ చేసిన పత్రికా ప్రకటనలోని విషయాలను పూర్తిగా అపార్థం చేసుకోవడం వల్లనే, ఇటువంటి అభిప్రాయం ఏర్పడింది.

పైన వివరించిన విషయాలకే గాకుండా ఈ కర్మాగారానికి గాను పూర్తి వివరాలతో కూడిన ప్రాజెక్టు నివేదిక తయారు చేయటానికి అయ్యే ఖర్చు గూడా ఈ మొత్తంలో చేరియుంది. బొకారో ఉక్కు కర్మాగారానికి సంబంధించిన ప్రాజెక్టునివేదిక తయారు చేయటానికి ప్రభుత్వం రూ॥ 60లక్షలు చెల్లించవలసి వచ్చినప్పుడు, పైన వివరించినట్టి సర్వీసులకుగాను రూ॥ 46లక్షలు యివ్వటం యెక్కువేమీ కాదు. విదేశీయుల ఇంజినీరింగ్ ఖర్చులు అధికమని తెలుసుకుంటే ఈ మొత్తము ఏమంత యెక్కువ కాదని స్పష్టమవుతుంది.

స్థలం నిర్ణయంపై సలహాకోరుతున్నామన్న విషయం కూడా జరిగిన, పత్రికలలో వున్న స్థలాల విషయములో సాంకేతిక, ఆర్థిక లాభాల గురించి యితర సాధక బాధకాల గురించి నిష్కర్షంతో నిపుణుల సలహా అవసరమని ప్రభుత్వం భావించింది. అంతే గాకుండా స్థల నిర్ణయ విషయంలో ఈసహాయసంస్థల సలహా పొందినట్లయితే ఈ ఐదోఉక్కు కర్మాగారానికి కావలసినవిదేశమారక సహాయాన్ని గురించిన సంప్రదింపులు త్వరలో పూర్తి చేయవీలౌతుంది. స్థల నిర్ణయంలో తుది నిర్ణయం ప్రభుత్వానిదేనని ఈ సందర్భములో అందరూ గుర్తుంచుకోవాలి.

సెల్మా పట్టణంలో నీగ్రోల మూక ఉమ్మడి అరెస్టులు

సెల్మా -అలబామా- ఫిబ్ర 8

వోటర్ల జాబితాలో నీగ్రోల నమోదుకు ఆందోళన జరుపుతున్న సందర్భములో అనేకమంది నీగ్రోలు నిన్న ఇక్కడ నిర్బంధించబడినారు

మొన్న నిర్వహింపబడిన ఇలాంటి ప్రదర్శనయే నీగ్రో పౌర హక్కుల సంఘ నాయకుడు మార్టిన్ లూథర్ కింగ్ మరి 7 వందలమంది నీగ్రోల అరెస్టుకు దారితీసింది.

నిన్నటిదినం, ఇక్కడొక క్రైస్తవ గుడిసుండి నీగ్రోలు చిన్నచిన్న గుంపులుగా అక్కడికి సమీపాన ఉన్న ఒక వోటర్ల నమోదు కార్యాలయానికి వెళ్లారు.

చిన్నచిన్న గుంపులుగా వెళ్ళడం వల్ల వీరు ప్రదర్శన జరిపినట్టుభావించబడలేదనిఒక పోలీసుఅధికారి తెలిపారు

మొన్నటి దినం మాత్రంముందుగా అనుమతి పొందకుండా ప్రదర్శనలు జరిపిన నేరానికి డా॥ లూథర్ కింగ్ తదితరులు అరెస్టుచేయబడినారని ఆయన వివరించారు.

కోర్టువరకు గుంపులు, గుంపులుగా వెళ్లిన నీగ్రోలు అక్కడ రిజిస్ట్రేషన్ అధికారి ఆ సమయంలో లేరని తెలిసి నప్పటికీ వెనక్కి పోలేదనీ, వెనక్కిపోకుండా మొండి వైఖరిని అవలంభించి కార్యాలయంలో పనికి అంతరాయం కలిగించినందుకు వారు అరెస్టుచేయబడినారని ఈ పోలీసు అధికారి పేర్కొన్నారు.

వ్యవసాయంపై శ్వేత పత్రం

ఆర్థిక వేత్తల పరిశీలన

న్యూఢిల్లీ; ఫిబ్రవరి 8

పార్లమెంటు బడ్జెట్ సమావేశానికి సమర్పించనున్న వ్యవసాయపై శ్వేత పత్రాన్ని నిన్న కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన ఆర్థిక వేత్తల సంఘం పరిశీలించింది.

వ్యవసాయ రంగంలో తమను సరిచేయదలచిన విధానాన్ని యీ శ్వేత పత్రం సూచించగలదని సభకు అధ్యక్షత వహించిన ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

నాల్గవ ప్రణాళికలో సాధించదలచిన రేటాతం వ్యవసాయాభివృద్ధిగావలసిన పారిశ్రామిక వస్తువుల జాబితాను యీ శ్వేత పత్రంలో పొందుపరచారు.

వ్యవసాయ వస్తువుల ధరలను, ఆహార పదార్థాల ధరలను కూడా వీరు పరిశీలించారు.

మతతత్వం విస్మరించి దేశ సమైక్యతకు కృషి

ప్రధాని విజ్ఞప్తి: "కేరళలో "పెకింగు ముఠాతో" ముస్లింలీగు పొత్తు కేవలం అవకాశ వాదమే"

కాలికట్, ఫిబ్రవరి 8

సంస్థను విచ్ఛిన్నంచేసి వైదొలిగిన ముఠాలు తిరిగి సంస్థలో చేరే పరిస్థితిని సృష్టించకూడదనీ దాని వలన సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు ఉండవని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

మార్చి నెలలో కేరళలో జరుగనున్న ఎన్నికలను ప్రస్తావించి, ఈ ఎన్నికలలో కాంగ్రెసు, యస్. యస్. పి. జనసంఘ, ముస్లింలీగ్, రివెల్యూషనరీ సోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టుపార్టీ రెండు ముఠాలు పాల్గొననున్నవని పేర్కొంటూ, ఈపార్టీలలో కాంగ్రెస్ కు మాత్రమే సుస్థిర ప్రభుత్వాన్ని స్థాపించే శక్తి ఉన్నదనీ, మిగతా పార్టీలవారిని విశ్వసించి వారికి ప్రజలు వోటు ఇవ్వగలరేమో నాము ఊహించలేమని ప్రధాని అన్నారు.

ఎన్నో పార్టీలుఉన్నదానికంటే, దేశంలో కేవలం రెండు, మూడు దృఢమైన రాజకీయ పార్టీలు ఉండి ఎన్నికలలో అవిమాత్రం పోటీపడితే దేశానికి ఎంతో శ్రేయస్కరమని శ్రీ శాస్త్రి తెలియజేశారు.

కమ్యూనిస్టు పార్టీలో పెకింగ్ శక్తి వర్గం ముస్లింలీగ్ మధ్య ఎన్నికల పొత్తును ప్రస్తావించి ఇది కేవలం అవకాశ వాదమనీ, కమ్యూనిస్టులకు నిజంగా బలంగానీ, తమ శక్తిపై విశ్వాసంగానీ లేదని నమ్ముడానికి ఇది నిదర్శనమని శ్రీ శాస్త్రి తెలియజేశారు.

యిలాంటి అవకాశ వాదపు ఎత్తుగడలు ఈ పొత్తు ఎంతవరకు అభినందనీయమో ఆత్మ పరిశీలన చేసుకొనవలసినదిగా ప్రధాని ముస్లిం లీగ్‌కు విజ్ఞప్తి చేశారు, ఈ పొత్తులను ముస్లింలీగ్ ఎంతకాలం కొనసాగిస్తుంది. ఇంకెంతకాలం ఇలా ప్రతిపక్షంగా వ్యవహరించగలగుతుంది. అని ప్రధాన మంత్రి ప్రశ్నించారు

ముస్లింలీగ్ నిర్మాణాత్మక దృక్పథం అవలంబించాలనీ, తమ మత ప్రయోజనానికి పాటుపడటమే ఈ సంస్థ ఉద్దేశ్యమైనప్పటికీ దేశ శ్రేయస్సు దృష్ట్యా ప్రజలు తమ భుజస్కంధాలపై అంచేయదగిన గురుతర బాధ్యతలను సక్రమంగా నిర్వహించేందుకు వీలుగాఈసంస్థ కృషి సల్పాలని శ్రీ శాస్త్రి ఉద్బోధించారు.

కేరళలో కక్షపక్షాలుగా కమ్యూనిస్టులు వైఖరి, వారి పాత్ర ముస్లింలీగ్ సభ్యులు అవగాహన చేసుకొనగలరనే ఆశాభావాన్ని శ్రీ లాల్ బహదూర్ వెల్లడించారు.

దేశంలో ప్రజ్వరిల్లుతున్న మత విద్వేష భావాలను ప్రస్తావించి ముస్లింలీగ్, జనసంఘ వంటి మత సంస్థలకు దేశంలో స్థానం ఉండకూడదని ప్రధాని వక్కాణించారు.

మతతత్వం ప్రయోజనకారి కాదని మనకు గత చరిత్ర గుణపాఠం నేర్పినదనీ, మతతత్వంవల్లనే దేశ విభజన జరిగినదనీ, ఫలితంగా నేటికీ మనకు పాకిస్తాన్ తో సత్సంబంధాలులేవని శ్రీ శాస్త్రి వక్కాణించారు.

కులము, మతము అనే దృష్టితో ఆలోచించడం మాని ప్రజలంతా దేశ సమైక్యతకు పాటుపడాలని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

జెక్ సహాయంతో చిన్నకారు ఉత్పత్తి

ఉభయదేశాల మంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

స్వల్ప ఖర్చుగల కారు ఉత్పత్తిపై చెకోస్లావేకియా సహకారం విషయమై నిన్న పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ జెక్ భారీ ఇంజనీరింగు మంత్రితో చర్చలు జరిపారు.

ఒక గంటసేపు జరిగిన యీ చర్చల సందర్భంలో స్టీల్సు, ట్రాక్టరు ప్రాజెక్టులో చెకోస్లావేకియా సహకారాన్ని గురించి మాట్లాడారు. నాల్గవ ప్రణాళిక పారిశ్రామిక కార్యక్రమాల్లో చెకోస్లేవేకియా సహాయంతో ప్రాజెక్టులను అమలుచేసే విషయమై వీరు సమీక్ష చేశారు.

నాల్గవ ప్రణాళికలో సాగించదలచిన ట్రాక్టరు ప్రాజెక్టు విషయంలో, ధరల విధానాన్ని ఖర్చు విషయాన్ని సంబంధించి పరిశీలించగలమనీ జెక్ మంత్రి అన్నారు.

చెన్నై స్ఛాంపియన్‌షిప్ పోటీలు

చూడగోరే ప్రభుత్వోద్యోగులు

హైదరాబాదు, ఫిబ్ర 8

ఫతేమైదాన్ చెన్నై స్పోర్ట్సులో జరుగుతున్న అఖిలభారత హాకీ టోర్నమెంటు ఛాంపియన్ షిప్ పోటీలను తిలకించదలచిన జంటనగరాల ప్రభుత్వ సిబ్బంది ఈనెల 6వ తేదీ, 8వ తేదీలలో మధ్యాహ్నం 1 గంటనుండి వెళ్ళిపోయి క్రీడను తిలకించడానికి అనుమతి ఇవ్వబడింది.

వేతనాలు దొరకక రిక్షాలు నడుపుతున్న అధ్యాపకులు?

హైదరాబాదు, ఫిబ్ర 8

కొన్ని నెలలుగా పూర్తి వేతనం దొరకనందున బేసిక్ శిక్షణ పొందుతున్న సుమారు 2 వేల మంది అధ్యాపకులు వారి ఆదాయంపై ఆధారపడిన కుటుంబ సభ్యులు పస్తులతో చాలా అవస్థలు పడుతున్నారని తెలుస్తున్నది.

శిక్షణపొందే అధ్యాపకులకు పూర్తి వేతనం యివ్వగలమని ప్రభుత్వం కొన్ని రోజులక్రితం ప్రకటించినప్పటికీ నేటివరకు ఫలితంమాత్రం ఏమీ కనపించలేదనీ, అందువలన ఉపాధ్యాయులు అనేక యిక్కట్లు అనుభవించవలసిన పరిస్థితి ఏర్పడినదని ఈ ఉపాధ్యాయుల ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

గత్యంతరంలేని పరిస్థితులలో ఈ ఉపాధ్యాయులలో కొందరు రాత్రిపూట రిక్షాలు నడుపుతున్నారనీ మరికొందరు వేరు పనులు చేసుకుంటున్నారని తయన అన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం తమదృక్పథాన్ని శ్రద్ధగా పరిశీలించుకొని తగు చర్యలు గైకొనవలెనని ఈ ప్రతినిధి కోరారు.

నగరంలో హిందీ రచయితల త్రిదినగోష్ఠి

రాష్ట్ర సాహిత్య అకాడమీ నిర్వహణ

హైదరాబాదు, ఫిబ్ర 8

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యాన ఆంధ్ర సారస్వతపరిషన్మందిరంలో ఈ నెల 6, 7, 8 తేదీలందు హిందీ రచయితలగోష్ఠి జరుగుతుంది. కేంద్ర ఆంగ్ల విద్యాసంస్థ డైరెక్టర్ శ్రీ వి. కె. గోకక్ అధ్యక్షతనజరిగే ఈ గోష్ఠి కార్యక్రమాలను శనివారం సాయంత్రం 6-30 గంటలకు డా॥ వి. గోపాలరెడ్డి ప్రారంభిస్తారు. కేంద్ర సాహిత్య అకాడమీ వైస్ చైర్మన్ శ్రీ హజారీప్రసాద్ ద్వివేది ప్రసంగిస్తారు. మరునాడు సాయంత్రం 6-30 లకు హిందీ కవి సమ్మేళనం జరుగుతుంది. ఇందులో 15 మంది కవులు కావ్యగానంచేస్తారు. 8వ తేదీన కూడా గోష్ఠి జరుగుతుంది. ఈ మూడు దినాల కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఆంధ్ర హిందీ పండితులు రచయితలు వీరు; శ్రీయుతులు కాళాకారిరెడ్డి, కె. రాజశేషగిరిరావు, వారణాసి రామమూర్తి, ఎం. వి. వి. ఐ. ఆర్. శర్మ, అయాచితుల హనుమచ్ఛాస్త్రి, వేమూరిరాధాకృష్ణమూర్తి, జి. సుందరరెడ్డి, ఆలూరి బైరాగి, దుర్గానంద్, సి. సూర్యనారాయణమూర్తి, ఎ. సి. శామాశాస్త్రి రావు.

మే నెలలో రాష్ట్రయాదవ సమ్మేళనం

సికింద్రాబాదు, ఫిబ్ర 8

ఆంధ్రప్రదేశ్ యాదవ మహాసభ కార్యవర్గ సమావేశం జనవరి 31న బొగ్గు మహాదేవ హాలులో జరిగి హైదరాబాదు జిల్లా యాదవ మహాసభ అధ్యక్షుడుగా శ్రీ కె. జి. లక్ష్మీనారాయణ ఎన్నుకోబడ్డారు. మే నెలలో రాష్ట్ర యాదవ సమ్మేళనం జరుపడానికి ఒక ఉప సంఘం ఏర్పాటైంది. శ్రీ కృష్ణ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలనీ పాలవ్యాపారస్తుల కష్టనష్టాలపట్ల సానుభూతితో వ్యవహరించాలనీ కోరుతూ తీర్మానించబడింది.

సమావేశానికి శ్రీ జి. ఆగయ్య అధ్యక్షతవహించారు.

బొంబాయికి శ్రీ సంజీవరెడ్డి

బొంబాయి, ఫిబ్రవరి 8

కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఈవేళ విమానంలో న్యూఢిల్లీనుండి ఇక్కడికి చేరారు. ఆయన నగరంలో రెండు దినాలు వుంటారు.

విమానాశ్రయంలో మహారాష్ట్ర హోంమంత్రి శ్రీ డా॥ ఎస్. దేశాయి సంయుక్త సదాచార సమితి మహారాష్ట్ర యూనిట్ అధ్యక్షుడు శ్రీ టి.ఎస్ భరదేలుస్వాగతమిచ్చారు.విమానాశ్రయంలో భారతసేవక సమాజ్ వారు నిర్మిస్తున్న రక్తసేవ విభాగాన్ని ఆయన సందర్శించారు. ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్, హోంమంత్రి శ్రీ దేశాయిలు ఆయనను కలిసి చర్చించారు.

సచివాలయాల్లో కాదు, క్షేత్రాల్లో అధికోత్పత్తి కావాలి

కేంద్రాహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మందలింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

విస్తరణ కార్యకర్తల రైతుల విశ్వాసానికి పాత్రులు కాలేకపోతున్నారనీ వారంటే రైతులుగా పరిగణించుకుంటున్నట్లు తెలుస్తున్నదనీ కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు. వ్యవసాయంలో అధునాతనపద్ధతులను గురించి రైతులకు ప్రచారం చేయడములో విస్తరణకార్యకర్తలు విఫలురయ్యారనీ ఇందుకు కారణము వారికి విస్తరణ కార్యక్రమాలలో తగు శిక్షణ లేకపోవడమేనని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

విదేశసహాయంతో నిర్వహించబడే వ్యవసాయ పథకాలందు ప్రభుత్వానికి సాయపడుతున్న నిపుణులు, విస్తరణ శిక్షణ వ్యవహారాల జాతీయ కమిటీల సంయుక్త సమావేశము నేడిక్కడ జరిగింది.

"కోట్లమంది రైతుల క్షేత్రాల్లో ఉత్పత్తులు పెరగాలిగాని సచివాలయ భవనాల్లో కాదు" అని శ్రీ సుబ్రహ్మణ్యం మందలించారు. ప్రస్తుత శిక్షణావ్యవస్థను, విస్తరణ యంత్రాంగాన్ని అభివృద్ధిపరిచేందుకు సూచన లివ్వాలిస్తిందిగా ఆయన నిపుణుల్ని కోరారు.

ప్రపంచంలో ఏ దేశమూ ఆహార రంగంలో స్వయంసమృద్ధి సాధించజాలదని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

భారతదేశంలోని యు.ఎస్.ఏ.ఐ.డి. మిషన్ డైరెక్టర్ డా॥జాన్ లూయిస్ మంచి ఫెర్టిలైజర్లు, నీటిసప్లయి, విత్తనాల దిగుబడిలేనిదే సత్ఫలితాలు సాధ్యంకావడము కష్టమని అన్నారు. సాంప్రదాయ వ్యవసాయాభివృద్ధి కార్యక్రమం 148జిల్లాలకు 1199 బ్లాకులకు విస్తరించబడినట్లు జాతీయకమిటీ అధ్యక్షుడు డా॥ ఎం.ఎస్. రంధ్వా తెలిపారు. విస్తరణ వ్యవహారాల శిక్షణ కార్యక్రమాన్ని అమలు పరిచేందుకు రాష్ట్రకమిటీలు, జిల్లా కమిటీలు ఏర్పాటుచేయాల్సిందిగా రాష్ట్రప్రభుత్వాల్ని కోరినట్లు నేషనల్ కమిటీ కార్యదర్శి డా॥ ఎస్.ఆర్. బరూచ్ పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో వ్యవసాయం కాలాలకుముందు 28వేల విస్తరణ శిక్షణ కల్పించడం అత్యంగా పెట్టుకోబడినట్లాయన చెప్పారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి రాజీనామాకు రాష్ట్రగవర్నరు ఆమోదం

నూతనమంత్రివర్గం ఏర్పడేవరకు కొనసాగుదలకు శ్రీ మిశ్రా అంగీకారం

భువనేశ్వరు, ఫిబ్రవరి 8

ఒరిస్సా ముఖ్యమంత్రి పదవికి శ్రీ బిరేన్ మిశ్రా రాజీనామా సమర్పించినట్లు రాజ్‌భవన్ నుండి విడుదలయిన ఒక ప్రకటనలో పేర్కొనబడింది.

ముఖ్యమంత్రిత్వానికి శ్రీ మిశ్రా రాజీనామా లేఖ సమర్పించినందుకు గవర్నరు ఎంతో విచారపడుతున్నారనీ, శ్రీ మిశ్రా ఆయనమంత్రివర్గసహచరులు చేసిన అమూల్య సేవకు ప్రశంసిస్తున్నారని రాజీనామా లేఖ అందినట్లు పేర్కొనబడిన ప్రకటనలో వివరించబడింది.

నూతన మంత్రివర్గ నిర్మాణం జరిగేవరకు పదవిలో కొనసాగవలసినదిగా గవర్నర్ చేసిన విజ్ఞప్తిని శ్రీ మిశ్రా అంగీకరించారని కూడా ఈ ప్రకటనలో తెలియజేయబడినది.

షార్ట్ టెండర్ నోటీసు

1. పనిపేరు: రాజమండ్రిలో డిపో సైట్ లెవెల్ చేయుట. అంచనా ఖరీదు రు. 48,000/-
2. పనిపూర్తి చేయుగడువు - 31-8-1965 లోపు.
3. కంట్రాక్టు స్వరూపం - టె2.
4. పైపనికి రాజమండ్రి సామిల్స్ డివిజన్ డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్ చేతమ కార్యాలయంలో 12-2-1965 సా. 2-0 గం. వరకు సీల్డు టెండర్లు తీసుకోబడును,
5. ఉద్దేశ్యంగల టెండర్‌దార్లు పనికి సంబంధించిన వివరణాత్మకమైన [redacted] వాటి నప్లయికి సేల్స్‌టాక్స్‌తోసహా సెట్టుకి రు. 1-02 పైసలు ఒక రూపాయి, రెండు పైసలు మాత్రమే చెల్లించి డి. ఎఫ్ ఓ ఆఫీసు "హెడ్ క్లర్కు" అడ్రసుకు వ్రాతపూర్వకంగా దరఖాస్తు పంపవలెను. ఈ పైకం ఏ పరిస్థితిలోను వాపసు యివ్వబడదు.
6. పై టెండర్ డాక్యుమెంట్లు సప్లయికి దరఖాస్తులు 10-2-65 లోపున యీ కార్యాలయానికి అందజేయాలి. గడువు తరువాత వచ్చే దరఖాస్తులు మామూలుగా పరిశీలించబడవు. టెండర్ డాక్యుమెంట్లు గడువు దాటిన తరువాత ఏ రోజైన ఆఫీసు వేళలలో యీ కార్యాలయములో లభించును.
7. డిపార్టుమెంటుచే సప్లయి చేయబడిన నిర్ణీత ఫారములలో మాత్రమే టెండర్లు పంపవలెను. టెండర్లు సీల్డు కవరులో వుంచి పైన "డిపో సైట్ పెంచుటకు టెండర్" అని పేర్కొనవలెను.
8. వివరణాత్మకమైన టెండర్ నోటీసులో పేర్కొనబడిన ప్రకారం ఉద్దేశ్యంగల టెండర్‌దార్లు కోరబడిన పైకం రు. 500/- (అదువందల రూపాయలు) చెల్లించి అట్టి చలాన్‌ను టెండర్ పెట్టజతపరుచవలెను.
9. టెండర్లు పైన పేర్కొన్న 7, 8 క్లాజుల ప్రకారం లేని యెడల నిరాకరించబడును.
10. గెలుపొందిన టెండర్‌దారు సెక్యూరిటీ డిపాజిట్ రు. 600/- (అదువందల రూపాయలు మాత్రమే) చెల్లించి వివరణాత్మకమైన టెండర్ నోటీసులో పేర్కొన్న ప్రకారం పని తృప్తికరంగా నిర్వహించుటకు అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్, సామిల్స్ డివిజన్, రాజమండ్రి మరియు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు కాకినాడ సర్కిల్ కాకినాడ వారు ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హక్కు కలిగియున్నారు.

(సం) టి. వి. సుబ్బారావు,

డిస్ట్రిక్టు ఫారెస్టు, సామిల్స్ డివిజన్, రాజమండ్రి.

స్టేషన్, రాజమండ్రి
తేది: 30-1-1965

వివాహాది శుభ కార్యములకు

ఉలెన్ రేయాన్ సూటింగ్స్

100 శాతం టెరిలిన్

ICI

పురుషులు ధరించుటకు అన్నిరకములలో దొరుకును

ఆర్. పెంటోజి

పత్తర్‌గట్టి, హైదరాబాద్. ఫోన్: 48769

B. A. P.

ఈద్ ముబారక్

నేడే సా॥ 3.00 గం. గొప్ప విడుదల

హెచ్. ఎస్. రావల్స్

మేరే మహబూబ్ (కలర్)

సంగీతం: నౌషాద్.

తా: అశోక్‌కుమార్, రాజేంద్రకుమార్, సాధన, నిమ్మి, జానీవాకర్

జగత్ - హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

కేరళ ఎన్నికలు:

కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదల

ఎర్నాకులం, ఫిబ్రవరి 8

వచ్చేనెలలో కేరళమధ్యాంతర ఎన్నికలలో పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా నేడు విడుదల చేయబడింది. దానిలో 117మంది అభ్యర్థుల పేర్లు మాత్రమే ఉన్నవి మిగతా నియోజకవర్గాలకు అభ్యర్థుల నిర్ణయం తరువాత జరుగుతుంది.

మొదటి జాబితాలో శ్రీ శంకర్ మంత్రివర్గములో పనిచేసిన నలుగురు మంత్రులు శ్రీయుతులు కె.అచ్యుతన్, యి.పి.పోలోస్; కుస్సాంబు; గోవిందన్ నాయర్‌తో పాటు రద్దుబడినటువంటి అసెంబ్లీలో సభ్యులుగా ఉన్న మరొక 81మంది ఉన్నారు.

ఇతర రాష్ట్రకాంగ్రెస్ ప్రముఖులు కె.పి.సి.సి. అధ్యక్ష, కార్యదర్శులు, శ్రీ కె.సి.అబ్రహాం; శ్రీమతి ఎం.కమలమ్; మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్; మాజీ స్పీకర్ అలెగ్జాండర్ పంబిశ్రా కూడా ఈ జాబితాలోనే ఉన్నారు.

సిగరెట్ల మీద పన్ను పెంపు

ఆర్థిక వేత్తల సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

సిగరెట్ల మీద పన్ను పెంచటం గురించి ఆర్థిక వేత్తల సమావేశం ఈ నెల 11 న జరుగుతుంది. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అధ్యక్షత వహిస్తారు. ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా, ఆర్థిక వేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటారు.

